# ముస్లీం స్త్రీవాద కవిత్వం పరిశీలన విమర్శ

డా ఎన్ సుజాత
పి. ఆర్. కళశాల
సెల్ : 9866010982

drsujathasubhash @ gmail.com

"వాళ్ళ ఉరుదూ జరీచీరల సమూహాల గలగల మెరుపుల ముందు

నాగొంతు కాటన్ చీరై బిక్కు బిక్కుమంటూ

ఒంటరిగా ముడుచుకుంటుంది"

- షాజహానా

తెలుగు సాహిత్యంలో ఆధునిక వాదాలో స్త్రీవాదం వచ్చిన తరువాత, దళిత, ముస్లిం, మైనారిటీ వాదాలోనూ స్త్రీలు తమ సమస్యలను సాహిత్యం పరంగా వెళ్ళడించారు. అందులో స్త్రీల సమస్యలు
అనేకం అనేక మంది రచయితలు, రచయిత్రులు తమ తమ వాదాలను అనేక రకాలుగా వినిపించారు.
అంతిమంగా స్త్రీవాదంలో మనకు కనిపించే ప్రధానాంశం స్త్రీల కష్టాలు, ఆవేదనలు, వేదనలు అందుకే స్త్రీల యొక్క "వాదన - వేదనే స్త్రీవాదం" అని చెప్పవచ్చు. ఇంటిలో స్త్రీ పురుషుల మధ్య
కనిపించే వివక్ష ఇతర స్త్రీలకున్నట్లే ముస్లిం స్త్రీలలోను ఉంది. ఉన్నత విద్యనభ్యసించనీయక పోవడం,
నిర్ణయాధికారం లేకపోవడం మొదలైన వాటి విషయంలో ముస్లిం స్త్రీలు మరింత వివక్షకు గురవుతున్నారు.

ముస్లిం స్త్రీలు బయటకు కనిపించే బురఖా, ఆ బురఖా వెనుక ఎన్నో నిర్బంధాలు, బహు బార్యత్వ సమస్య, బహు సంతానోత్పత్తి కోసం అనుభవించే లైంగిక వివక్ష భర్త చనిపోతే స్త్రీ పునర్వివాహం పట్ల తలెత్తుతున్న అనేక పరిణామాలు మొదలైన సమస్యలు ముస్లిం స్త్రీ వాదంతో కనిపిస్తున్నాయి.

స్త్రీలు పొందే కష్టాలు, బాలికలను ముసలి వాళ్ళకిచ్చి వివాహం చేసే పద్ధతి, దాని వెనుకస్త్రీ, అంతరంగిక మనస్తత్వం గురించి ముస్తింవాద రచయిత్రులు వర్ణిస్తున్నారు.

ముస్లిం రచయిత్రులు ముస్లిం మహిళకు జరిగిన అన్యాయాన్ని అక్రమాల్ని దుయ్యబట్టారు. షాజహన్, ఎన్. రజయాషంపాద్, మహెజబీన్ మొదలైన వారు మంచి కవిత్వాన్ని రాశారు.

" వెర్రి ఆచారాలు మట్టీ వృక్షాలు

అరబ్ కబేళాలో ఆడదాని మాంసానికింత

రేటుందని తెలియనిదాన్ని

కలలో అనుభవించడానిక్కూడా అర్హతలేనిదాన్ని"

అంటూ ముస్లిం స్త్రీవాద కవిత్వంగా చెప్పవచ్చు.

"మమ్మల్ని మౌన మాంసాలుగా

ఉత్పత్తి యంత్రాలుగా బతుకమన్న మీ సంప్రదాయానికో సలాం"
అంటూ షాజహానా తన కవితలో ముస్లింస్త్రీ వేదనకు వర్ణించటమే కాకుండా సమస్య పరిష్కారానికి మార్గాన్ని కూడా చూపిస్తున్నారు.

" రక్షణమె

నా నిశ్శబ్దాన్ని మీకు బదలాస్తున్నా

బురఖాదుప్పటుల్ని

పేలికలుగా చేసి నీమీదికి విసిరేస్తున్నా

కలిపి బొంత కట్టుకొని పొర్లుకో"
ముస్లిం ఆచారాల్లోకి బురుఖా గూర్చి తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు షాజహానాగారు

" నాన్నను చూస్తుంటే

అబ్బుబీని చూస్తున్నట్లుంటుంది

(ప్రేమలేని తనలో రక్తసంబంధం

ఆనవాలు లేకుండా పోయింది.
మహెజబీన్ ముస్లిం కుటుంబంలోని తండ్రి యొక్క పాత్రను గురించి చక్కగా వివరించారు ఈమె "ఖబడ్దార్" అనే కవితలో ముస్లింస్త్రీ అనుభవిస్తున్న లైంగిక హింసను షాజహన్ చక్కగా వివరించారు.

"మీ సుఖం కోసం

ప్రాణం చీల్చుకు పన్నెండు మందిని కనమనండి

లేకపోతే నరకం ఇప్పుడు అనుభవిస్తున్నదే పక్క స్వర్గం"

ముస్లింలలో ప్రీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది స్త్రీలపై కూడా వీళ్ళు కవిత్వం రాశారు.
స్త్రీవాదం ప్రభావం ముస్లిం వాదంపై పడింది. ముస్లిం కవులు ముస్లిం ప్రీలకు జరిగిన అన్యాయాల్ని
తీవ్రంగా ఖండించారు.

"ఔరత్ అంటే
పడగ్గదుల్లో కాలిపోతున్న అగరోత్తులేనా" అని ప్రశ్నిస్తున్నారు మైనార్టీ కవులు.

"ఒపిగ్గా అసంఖ్యాక వారసుల్నిచ్చే

సంతానోత్పత్తి కర్మాగారం

అనాదిగా ఆధారపడ్డం అలవాటుచేయబడిన

స్వయం ప్రతిపత్తి లేని పరాధీన

గా ముస్లిం స్త్రీ బతుకుని వెళ్ళదీస్తున్న దృశ్యాన్ని అభివర్ణించారు కవయిత్రి.

ముస్లిం వివాహ వ్యవస్థగురించి, బహు భార్యత్వాన్ని అంగీకరించవచ్చునని ఖురాన్ లో స్పష్టంగా ఉంది. దీనిని ఆసరాగా తీసుకొన్ని మత పెద్దల అండదండలతో స్త్రీకి విలువ లేకుండా, వారి అభిప్రాయాలను పట్టించుకోకుండా జరుగుతున్న వివాహాల గురించి కూడా అనేక కవితల

వచ్చాయి.

"నేనొక అరబ్బు కామవాంఛకు

బలైన బొమ్మను

పరదేశానికి అమ్ముడైన
అంగడి బొమ్మను నేను
కన్నవాళ్ళ అసహాయితకు
కటిక పేదరికానికి

బలిపీఠం ఎక్కుతున్న వాళ్ళం

మేము కేవలం బొమ్మలం."

ముస్లింల వ్యవస్థలో ఒకటి పేదరికం, ఇంకొకటి మూఢత్వం దీనితో ఈ స్త్రీల పరిస్థితి అత్యంత దయనీయగా మారిపోతుంది.

షంషాద్ బేగం గారు రాసిన 'పర్సనల్ లా" అనే కవితలో విడాకులు తీసుకున్న స్త్రీ తన మనోవేదను కళ్ళకు కట్టినట్లు వివరించారు.

"అయిదు నెలలకే నాలుగు నెలల కడుపు చేసి

తలాక్ ఇచ్చివెళ్ళగొడతాడని నాకేం తెలుసు చేసిన మోసానికి

షాదీలో నానీ చేయించిన ఛల్లాలాయిర్ ఫీజుగా చేసి

కోర్టు వరకు వెడుతుంది.

తలాక్ ఇవ్వగానే ఏ బంధాలతో సంబంధం లేదనే

మగతనపు ధీమా మరోసారి సెహరా కట్టించుకుంది

క్రాస్ ఎగ్జామిన్‌లో మీరడిగే ప్రశ్నలు పోలీస్ లారీపై

నా సమాధానాన్ని లాకప్ డెత్‌చేస్తాయి.

మూడు నెలల ఇద్దత్ కాలానికి వచ్చే మనోవర్తి చెల్లించాలనే

తీర్పు మరో మూదేళ్ళ కొచ్చింది.

నా 'పర్సనల్ రా మేనాకిది చాలన్నప్పుడు

ఇక దేనికి మొరపెట్టుకోవాలి సగటు ముస్లింస్త్రీ"
ముస్లిం స్త్రీల స్వేచ్ఛకోసం ముస్లిం రచయిత్రులు కలాన్ని కత్తిగా ఉపయోగించారు.

ముస్లిం స్త్రీల సమస్యలు తీరాలంటే ముందుగా వారికి విద్యఅవసరం. Soho Barto గురించి మాట్లాడుతూ డా॥ ఎండ్లూరి సుధాకర్ ఈ విధంగా అన్నారు. "ముస్లిం ard కవిత్వం అంటే ముస్లింస్త్రీలు రాసిందే అవుతుంది. ఇక్కడ సానుభూతికి తావులేదు. ముస్లిం స్త్రీ పుట్టుక ముస్లిం స్త్రీ ఉనికిని నిర్ధారిస్తుంది. (ముల్మీ 2005-95) ఇతర వర్గాల కంటే ముస్లిం వర్గలో స్త్రీలు మరీ ఎక్కువ హింసకు గురిఅవుతున్నారు. ఇది పోవాలంటే వీరిలో సామాజిక చైతన్యం, సమస్యలను
అవగాహన చేసుకునే నేర్పురావలసిందే. ముస్లిం స్త్రీలు తమ రచనా గళాన్ని లోకాన్ని వినిపిస్తునే ఉండాలి.